

ఆర్వో కార్యాలయం సందర్శన

పెనమలూరు:నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని బుధవారం కేంద్ర ఎన్నికల పరిశీలకుడు ఎన్ఎస్.బంగర్ సందర్శించారు.



ఎయిర్‌పోర్ట్‌లో రక్తదాన శిబిరం

గన్నవరం: గన్నవరం అంతర్జాతీయ విమానా శ్రయంలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.



	కనిష్టం	గరిష్టం
నందిగామ	25.9	41.6
జగ్గయ్యపేట	28	40
మచిలీపట్నం	28	36
గుడివాడ	27	40

న్యూస్‌రీల్

డిసెంబర్ 27 నుంచి కూచిపూడి నాట్య సమ్మేళనం

కూచిపూడి(మొవ్వ): కూచిపూడి నాట్య పతాకం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనాన్ని కూచిపూడిలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతి ఓ ప్రకటనలో తెలిపారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహోత్సవాల్లో కూచిపూడి నాట్య ప్రదర్శనలతో పాటు కూచిపూడి నాట్య కళపై ప్రసంగాలు, విజ్ఞులతో చర్చలు, పది వేల మంది కళాకారులతో బృంద నాట్యాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

గుడివాడ విద్యార్థినికి ఘనసత్కారం



చిలకలపూడి(మచిలీపట్నం): పది పరీక్ష ఫలితాల్లో 590 మార్కులు సాధించిన గుడివాడ విద్యార్థిని అల్లంపల్లి భానుప్రసన్నను డీఈవో తాహెరాసుల్తానా ఆమె కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించారు. గుడివాడ ఏకే టీపీఎంజీహెచ్ హైస్కూల్ విద్యార్థిని భానుప్రసన్నను సత్కరించి రూ. 10 వేలు నగదు బహుమతిని అందజేశారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థిని తండ్రి అల్లంపల్లి రాంబాబు తాపీ పని చేస్తూ జీవిస్తున్నారన్నారు. పేదరికంలో పుట్టిన భానుప్రసన్న సివిల్స్‌కు అప్పియర్ అయ్యి ఐఏఎస్ సాధించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమామహేశ్వరరావు, ఆప్‌కాస్ట్ జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనే లక్ష్యం

డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని


లబ్బీపేట(విజయవాడతూర్పు): మలేరియా నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25 మలేరియా దినోత్సవం పురస్కరించుకుని మలేరియా కేసులు ఉన్న ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ సమావేశాలు నిర్వహించి, నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మలేరియా సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. దోమల ద్వారా కలిగే వ్యాధుల్లో మలేరియా ప్రమాదకరమైనదని తెలిపారు. నిర్మూలించడానికి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. వైద్యశాఖ అప్రమత్తత కారణంగా మలేరియా కేసులు గణనీయంగా తగ్గాయని వెల్లడించారు. వినూత్న రీతిలో యాంటీ లార్వల్ మెజర్స్ చేపడుతున్నట్లు వివరించారు. నీటిలో చెత్త నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడలో డెంగీ, మలేరియా కేసులు తగ్గినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, ఏఎంఓ సూర్య నాయక్, మెడికల్ ఆఫీసర్స్ మాధురి, సుమ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ జాతీయ పోటీలకు బెజవాడ క్రీడాకారుడు



విజయవాడస్పోర్ట్స్: జాతీయ స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలకు విజయవాడ క్రీడాకారుడు ఎ.అమల్‌రెడ్డి అర్హత సాధించాడు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలోని బాస్కెట్ బాల్ కోర్టులో ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ(డీఎస్ఏ) కోచ్ సంతోష్ కుమార్ వద్ద గత కొన్నేళ్లుగా అమల్‌రెడ్డి శిక్షణ పొందుతున్నాడు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యున్నత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. దీంతో 2023–24 జాతీయ స్కూల్ గేమ్స్‌కు ప్రాతినిధ్యం వహించే ఆంధ్రప్రదేశ్ జట్టుకు అమల్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు హరియాణాలోని గురుగ్రాంలో పోటీలు జరుగుతాయి. ప్రతిష్ఠాత్మక పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారుడు అమల్‌రెడ్డిని డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్ బుధవారం అభినందించారు.

నామినేషన్ల జాతర



జనసంద్రమైన అవనిగడ్డ రహదారులు



ర్యాలీలో ప్రత్యేక వాహనంపై సింహాద్రి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావు, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్



ప్రజలకు అభివాదం చేస్తున్న పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, హారిక, పక్కన అయోధ్యరామిరెడ్డి



పెడనలో నామినేషన్‌కు ప్రదర్శనగా బయల్దేరిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు

- బందరు పార్లమెంట్ స్థానానికి ఆరు నామినేషన్లు
- అసెంబ్లీ నియోజకవర్గాలకు 51 నామినేషన్లు
- ఆయా రిటర్నింగ్ అధికారులకు పత్రాలు అందజేసిన అభ్యర్థులు
- నేటితో నామినేషన్ల ఆఖరు

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు బుధవారం భారీగా నామినేషన్లు వేశారు. ఈ ప్రక్రియ జాతరలా సాగింది. పలు పార్టీల అభ్యర్థులు ర్యాలీలుగా వెళ్లి నామినేషన్లు వేశారు. మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి ఆరు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 51 నామినేషన్లు దాఖలయ్యాయి.

- మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి జనసేన అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి రెండు సెట్ల నామినేషన్లు, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థి పరిటాల వెంకటఫణిబాబు ఒక సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి గొల్లు కృష్ణ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులు సైకం భాస్కరరావు ఒక సెట్, ధనేకుల గాంధీ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి డీకేబాలాజీకి అందజేశారు.
- అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా సింహాద్రి రమేష్‌బాబు రెండు సెట్లు, ఆయన కుమారుడు సింహాద్రి వికాస్ ఒక సెట్, కాంగ్రెస్ అభ్యర్థులుగా అందే శ్రీరామమూర్తి రెండు సెట్లు, అందే శ్రీవాణి ఒక సెట్, జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా సముద్రాల అంబేద్కర్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా మండలి వెంకట్రావ్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జి.బాలసుబ్రహ్మణ్యంకు అందజేశారు.
- మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ అభ్యర్థులుగా కొల్లు రవీంద్ర మూడు సెట్లు, ఆయన సతీమణి కొల్లు నీలిమ మూడు సెట్లు, బీఎస్పీ అభ్యర్థిగా సోడాడ బాలాజి ఒక సెట్, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్‌మతీన్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎం.వాణికి అందజేశారు.
- గన్నవరం నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీమోహన్ ఒక సెట్, టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా గుంటుపల్లి ఉమామహేశ్వరరావు ఒక సెట్, వల్లభనేని మోహనవంశీకృష్ణ ఒక సెట్, సర్నాల విజయదుర్గ ఒక సెట్, కొణగల శివదుర్గావరప్రసాద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మకు అందజేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పొట్లూరి రవీంద్రకుమార్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి పొట్లూరి శ్రీదేవి ఒక సెట్, తెలుగు రాజ్యాధికార సమితి అభ్యర్థిగా తాడంకి జగదీష్‌రామచంద్రరావు ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు.
- పెడన నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా ఉప్పాల రమేష్ (రాము) రెండు సెట్లు, ఉప్పాల హారిక మూడు సెట్లు, టీడీపీ అభ్యర్థులుగా కాగిత కృష్ణప్రసాద్ ఒక సెట్, కాగిత శిరీష ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణకు అందజేశారు.
- పెనమలూరు నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా జోగి రమేష్ నాలుగు సెట్లు, ఆయన కుమారుడు జోగి రాజీవ్ రెండు సెట్లు, టీడీపీ అభ్యర్థిగా బోడె ప్రసాద్ ఒక సెట్, జై మహాభారత్ అభ్యర్థిగా మారగాని విజయ్య ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి దాసి రాజుకు అందజేశారు.
- పామర్రు నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కైలే జ్ఞానమణి ఒక సెట్, టీడీపీ అభ్యర్థిగా వర్ల కుమార్‌రాజా ఒక సెట్, జై భీమ్‌రావ్ భారత్ అభ్యర్థిగా కొడాలి సునీల ఒక సెట్, కాంగ్రెస్ అభ్యర్థులుగా దోవారి ఏసుదాసు ఒక సెట్, దోవారి అమర్‌నాథ్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవికి అందజేశారు.
- గుడివాడ నియోజకవర్గానికి సంబంధించి జై భీమ్‌రావ్ భారత్ అభ్యర్థిగా సింగవరపు జోసఫ్ ఒక సెట్, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పి.నాగార్జున ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా గుండా బత్తిన అంబేద్కర్ ఒక సెట్, వై.వేణుగోపాలరావు ఒక సెట్, మీగడ రాము ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పి.పద్మావతికి అందజేశారు.

నేటితో నామినేషన్లకు తెర

సాక్షి, మచిలీపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టానికి గురువారంతో తెరపడనుంది. మధ్యాహ్నం 3గంటల్లోగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంది. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న ఆయాపార్టీల నేతలు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇప్పటికే పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన కొంతమంది నేతలు ఆపార్టీల టికెట్లు ఆశించినా సీటు దక్కకపోవడంతో రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. ఇప్పటికే ఓ సెట్ నామినేషన్ వేసిన పలువురు అభ్యర్థులు చివరిరోజు మరో సెట్‌ను నామినేషన్ దాఖలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. మంచి ముహూర్తం చూసి ఇది వరకే నామినేషన్లు వేసినా, చివరిరోజు తమ అభిమానులు, అనుచరగణంతో భారీ ర్యాలీగా వెళ్లి మరో సెట్ వేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయా పార్టీల తరఫున నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పార్టీ బీ–ఫాంను కూడా నామినేషన్‌తో కలిపి సమర్పించాల్సి ఉంటుంది.



నామినేషన్ వేస్తున్న వైఎస్సార్ సీపీ అవనిగడ్డ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు

సింహాద్రి రమేష్ ఆస్తులు రూ.23.52 కోట్లు

అవనిగడ్డ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుకు మొత్తం స్థిర, చర ఆస్తులు రూ.23,52,94,730 ఉన్నాయి. వీటిలో సింహాద్రి రమేష్ బాబు పేరు మీద రూ.11,06,79,980 ఉండగా ఆయన భార్య కెప్టెన్ లక్ష్మీ పేరున రూ.6,77,53,000 ఉన్నాయి. కుమారుడు వికాస్ పేరున రూ.4,49,21,750 కాగా ఆయన భార్య రవళి పేరున రూ.1,19,40,000 ఉన్నట్టు చూపించారు. అప్పులు రూ.25,85,065 ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.



ఈఆర్వో వెంకటరమణకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న రాము, హారిక దంపతులు

రాము ఆస్తులు రూ.7.63కోట్లు

పెడన: వైఎస్సార్ సీపీ పెడన అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము) ఎన్నికల అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులు రూ.7.63కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. భార్య హారిక పేరుతో రూ.59.94 లక్షలున్నట్లు తెలిపారు. రాము పేరుతో క్యాష్ ఇన్ హ్యాండ్, ఫిక్సిడ్ డిపాజిట్లు రూపంలో రూ.59.63 లక్షలున్నాయని, భార్య పేరుతో 39.94 లక్షలున్నాయని పేర్కొన్నారు. స్థిరాస్తుల విషయానికి వస్తే పొలాలు, ఇల్లు, భవనాలు విలువ (ప్రస్తుత మార్కెట్ విలువ)రూ.7.04 కోట్లుగా తెలిపారు. భార్యకు రూ.20 లక్షల స్థిరాస్తులున్నట్లుగా వివరించారు. పిల్లలకు ఏమి లేవని తెలిపారు.

పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం
- దుర్గాఘాట్‌లో అవభృత స్నానం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని వేద పండితులు, అర్చకులు, వైదిక కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయ ఈవో కె.ఎస్. రామరావు దంపతులు పాల్గొన్నారు. ధ్వాన కొట్నోత్సవం నిర్వహించగా, ఈవో రామరావు, వైదిక కమిటీ సభ్యులు రంగావజ్జుల శ్రీనివాస శాస్త్రి, యజ్ఞనారాయణ మూర్తి పాల్గొన్నారు. యాగశాలలో వసంతోత్సవం నిర్వహించగా, ఒకరిపై మరొకరు రంగులు, గులామ్‌లు చల్లుకున్నారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా దుర్గాఘాట్‌కు చేరుకున్నారు. దుర్గామల్లేశ్వరస్వామి వార్లు కొలువై ఉన్న పల్లకితో ఆలయ ఈవో రామరావు, ఏఈవో ఎన్. రమేష్‌బాబు ముందుకు సాగారు. దుర్గాఘాట్‌కు చేరుకున్న అర్చకులు పవిత్ర కృష్ణా నదిలో ఉత్సవ మూర్తులకు అవభృత స్నానం జరిపించారు. స్థానాచార్య శివప్రసాద్ శర్మ పర్యవేక్షణలో అర్చకులు అమ్మవారి, అయ్య వారి ఉత్సవ మూర్తులకు పవిత్ర స్నానాలు చేయించి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. మరో వైపున ఇంద్రకీలాద్రిపై మూలబలి, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ ఈఈ ఎల్. రమాదేవి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణానదిలో దుర్గామల్లేశ్వరస్వాములకు అవభృత స్నానం



పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ ఈవో రామరావు దంపతులు

కొండలమ్మ సన్నిధిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు



పూజలు చేయిస్తున్న ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



అమ్మవారిని దర్శించుకున్న పెడన అభ్యర్థి రాము, హారిక దంపతులు

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పెడన అభ్యర్థి ఉప్పాల రాము, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఉప్పాల రాము నామినేషన్‌ను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి కమిటీ చైర్మన్ శేషం గోపి ఆలయ మర్యాదలతో అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో నేతలు ఉప్పాల నెహ్రూ, ఉప్పాల వాసు, తాళ్లూరి మాధవ్, రాజులపాటి అచ్యుతరావు, ఐ.సూరిబాబు, అల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌గా పీహెచ్‌డీ రామకృష్ణ



సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా పీహెచ్‌డీ రామకృష్ణను నియమిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కమిషనర్ టీకే రాణా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అవినీతి నిరోధక శాఖ ఐజీగా పని చేస్తున్న రామకృష్ణను కమిషన్ నియమించింది. వెంటనే విధుల్లో చేరి గురువారం ఉదయం 11 గంటలకు కమిషన్‌కు రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు టీకే రాణా ఈ నెల 23వ తేదీన రిలీవ్ అయ్యి ఆ బాధ్యతలను డెప్యూటీ పోలీస్ కమిషనర్ (డీసీపీ) కంచె శ్రీనివాసరావుకు అప్పగించారు. కంచె శ్రీనివాసరావు నుంచి రామకృష్ణ సీపీగా బాధ్యతలు తీసుకోనున్నారు.

‘కొల్లు’ కేసుల చిట్టా ఇది..

- మాజీ మంత్రి, టీడీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్రపై 25 కేసులు
- కుటుంబ సభ్యుల ఆస్తుల విలువ రూ.10,65,84,146

సాక్షి, మచిలీపట్నం: టీడీపీ మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థి, మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై పాతిక కేసులు నమోదయ్యాయి. ఈ విషయాన్ని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావిస్తూ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఒక హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కలిపి మొత్తం 25 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. వాటిలో.. 2020లో హత్యకు కుట్ర చేశారని కేసు నమోదు చేసినట్లు అఫిడవిట్‌లో చూపారు. మచిలీపట్నంలోని రాబర్ట్‌సన్ పేట పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నంబర్ –192/2020, కింద 120బీ, 302, 109 ఆర్/డబ్ల్యూ 34, 37 ఐపీఎస్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2023లో కులం పేరుతో దూషించారని వీరవల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నంబర్ –246/2023తో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పీఓఏ యాక్ట్ కింద 323, 506 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతో 2022లో మచిలీపట్నంలోని రాబర్ట్‌సన్ పేట పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నంబర్ –177/2022, ఐపీసీ 188, 186, 341, 353, 290 ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ, 32 పోలీస్ యాక్టు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిధులు దురినియోగం చేశారని గుంటూరు జిల్లా తాడేపల్లి సీఐడీ పోలీసులు ఎఫ్ఐఆర్ నంబర్ 18/2023, సెక్షన్ 166, 167, 409, 120బీ రెడ్ విత్ 34 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. వీటితో పాటు 21 కేసులు ఉన్నాయి.

ఆస్తులు రూ.10.65కోట్లు

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తన కుటుంబ సభ్యుల ఆస్తులు రూ.10,65,84,146 చూపారు. ఇందులో తన పేరుతో రూ. 7,66,01,803 చూపగా చరాస్తి విలువ రూ.1,00,09,573, స్థిరాస్తుల విలువ రూ.6,65,92,230 కాగా ఆయన సతీమణి కొల్లు నీలిమ పేరున రూ. 2,99,82,343 చూపారు. ఇందులో చరాస్తి రూ.98,18,693, స్థిరాస్తి రూ.2,01,63,650 ఉన్నట్లు తెలిపారు. ఆయన తన వద్ద నగదు కేవలం రూ.లక్ష యాభై వేలు, భార్య వద్ద రూ.50వేలు, పెద్ద కుమారుడు కొల్లు పునీత్ చంద్ర వద్ద రూ.25వేల నగదు, ఎస్‌బీఐలో రూ.1,030, హెచ్‌డీఎఫ్‌సీలో రూ.23,651 ఉన్నట్లు చూపారు.

ప్రభుత్వ బకాయిలు

ప్రభుత్వ బకాయిల్లో భాగంగా నవీన్ రైస్ మిల్లుకు సంబంధించి తన పేరున ఆదాయ పన్ను రూ.59,72,045, తన సతీమణి పేరున రూ.59,72,045 ఉన్నట్లు చూపారు. ఇది 2012 నుంచి 2015 సంవత్సరాలకు సంబంధించిందని, దీనిపై ఢిల్లీలోని ఆదాయపన్ను కమిషనర్‌కు అప్పీల్ చేసుకోగా ఇది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు.

నయనానందకరంగా తెప్పోత్సవం



దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు పవిత్ర కృష్ణానదిలో బుధవారం నిర్వహించిన తెప్పోత్సవం నయనానందకరంగా సాగింది. చైత్రమాస బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తెప్పోత్సవాన్ని నిర్వహించారు. తొలుత ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు పూజలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

ఎన్నికల తర్వాత టీడీపీ ఆఫీసుకు తాళం

ఎంపీ అభ్యర్థి కేశినేని

జగ్గయ్యపేట అర్బన్, నందిగామ టౌన్ : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే టీడీపీ కార్యాలయానికి తాళాలు పడతాయని విజయవాడ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)అన్నారు. జగ్గయ్యపేట, నందిగామ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు సామినేని ఉదయభాను, మొండితోక జగన్‌మోహనరావు నామినేషన్ దాఖలు సందర్భంగా ఆయా పట్టణాల్లో బుధవారం నిర్వహించిన ర్యాలీ, బహిరంగసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి కేశినేని నాని మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల తర్వాత చంద్రబాబు, లోకేష్ తెలంగాణకు పారిపోయి టీడీపీని బీజేపీలో విలీనం చేస్తారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్నాయని, పేదల సంక్షేమం నిరంతరాయంగా కొనసాగాలంటే రాష్ట్రానికి మరలా జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు.చంద్రబాబు జిమ్మిక్కులు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం చంద్రబాబు అమరావతిలో రూ.17వేల కోట్లు వరకు ఖర్చు చేస్తే, జగన్ రూ.30 వేల కోట్లతో గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లతో రూపరేఖలు మార్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో పేదరికం 11నుంచి 4 శాతానికి తగ్గడమే జగనన్న గొప్పపాలనకు నిదర్శనమన్నారు. జగ్గయ్యపేటను అభివృద్ధి పథంలో నడిపించిన సామినేని ఉదయభాను గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాడగల సత్తాగల వ్యక్తి అన్నారు. నందిగామ అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎంపీ నిధులు, రాజ్యసభ సభ్యుని నిధులతోపాటు ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా నిధులు తీసుకువచ్చి తనను నమ్ముకుని ఓట్లేసి గెలిపించిన ప్రజలకు మంచి చేసేందుకు తాపత్రయపడిన వ్యక్తి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వారిద్దరినీ గెలిపించాలని కోరారు. మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఇప్పటివరకు 134 సార్లు బటన్ నొక్కి మహిళల ఖాతాలో డబ్బులు వేశారన్నారు. ఈఎన్నికల్లో ప్రతిఓటరు రెండుసార్లు బటన్ నొక్కి జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో జన సునామీలో టీడీపీ, జనసేన, బీజేపీ కొట్టుకుపోతాయన్నారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే తమకు మంచి జరుగుతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారని పేర్కొన్నారు. పేటలో సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆయోధ్య రామిరెడ్డి, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, ఎన్టీఆర్ జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు సంపత్ విజిత పాల్గొన్నారు.


నందిగామలో మాట్లాడుతున్న విజయవాడ ఎంపీ కేశినేని నాని, పక్కన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు


జగ్గయ్యపేటలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు పండ్లతో తయారుచేసిన గజమాల వేస్తున్న అభిమానులు

ఐదేళ్లు హుందాగా నడుచుకున్నా..
జగన్‌మోహనరావు

నందిగామలో నిర్వహించిన బహిరంగసభలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల హయాంలో చాలా హుందాగా నడుచుకున్నానని పేర్కొన్నారు. నందిగామ మాజీ ఎమ్మెల్యేలు పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి సూర్యనారాయణరావు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, దేవినేని వెంకటరమణ మాదిరిగా తాను కూడా నియోజకవర్గ ప్రతిష్టను పెంచేలా పనిచేస్తానని గత ఎన్నికల నామినేషన్ సమయంలో హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం గర్వంగా తలెత్తుకునేలా ఐదేళ్ల పాలన సాగించినట్లు తెలిపారు. గతంలో పనిచేసిన ప్రజాప్రతినిధులు చేయలేని అభివృద్ధి పనులను సైతం తాను చేసి చూపించానని వివరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామను గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిస్తామని చెప్పారు. ఈ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయఢంకా మోగిస్తుందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాయకులు కోవెలమూడి వెంకట నారాయణ, చల్లా బ్రహ్మేశ్వరరావు, వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

30న దుర్గగుడి హుండీల లెక్కింపు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివార్లకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు, ముడుపులు, మొక్కుబడులను ఈనెల 30వ తేదీ లెక్కించనున్నట్లు ఆలయ ఈవో రామరావు తెలిపారు. ఆలయ మహామండపం ఆరోఅంతస్తులో 30వతేదీ ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. కానుకల లెక్కింపులో ఆలయ సిబ్బందితోపాటు సేవా సిబ్బంది పాల్గొంటారని ఈవో వివరించారు.

ముగిసిన పాలిసెట్ ఉచిత శిక్షణ



పెడన: మండలంలోని నందమూరు శ్రీవాసవి పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. శిక్షణ ముగింపు నేపథ్యంలో అభ్యర్థులకు పాలిసెట్ నమూనా పరీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్వీకే ప్రసాద్ మాట్లాడుతూ మార్చి 28వతేదీ నుంచి అభ్యర్థులకు తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పాలిసెట్ పరీక్షపై ఉచితంగా శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. 150మంది విద్యార్థులు ఈ నమూనా పరీక్ష రాశారని తెలిపారు. ఈ నెల 27న జరిగే పాలిసెట్ ప్రవేశపరీక్షలో పాటించాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామని వివరించారు. నమూనా పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేసి అభినందించింది.

దివ్యాంగ విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు



మచిలీపట్నంటౌన్: స్థానిక కృష్ణవేణి ఐటీఐ కళాశాల ఆవరణలో సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.రాములునాయక్ పర్యవేక్షణలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ చేసేందుకు బుధవారం నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాములు నాయక్ మాట్లాడుతూ ఈ శిబిరానికి మచిలీపట్నం, పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన 121మంది హాజరు కాగా, వారికి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఇంటర్ వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులందరికీ ఈపరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. శిబిరం 29వతేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. వైద్యులు వీరేంద్రనాథ్, బి.శిరీష, పి.దివ్య, అఖిలాండేశ్వరి, సెక్టోరల్ అధికారులు కె. ఏడుకొండలు, ఎస్.రాంబాబు,పి.రమేష్, ఆర్.శ్యామ్‌సుందర్, అబ్దుల్‌సుభాన్, టి.నగేష్ పాల్గొన్నారు.

చెస్ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం


చెస్ ఉచిత శిక్షణ హాజరైన చిన్నారులతో వినోద్‌కన్నన్, పి.ఐశ్వర్య, ఎస్‌కే ఖాసీం

విజయవాడస్పోర్ట్స్: విద్యార్థులు చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యమివ్వాలని ఇన్‌కం టాక్స్ అదనపు డైరెక్టర్ వినోద్ కన్నన్(ఐఆర్ఎస్) సూచించారు. మొగల్రాజపురంలోని గ్లోబల్ చెస్ అకాడమిలో ఏర్పాటు చేసిన చదరంగం వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేథోశక్తిని పెంచేందుకు చెస్ దోహదపడుతుందన్నారు. విజయవాడలో చెస్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తున్న అకాడమి కార్యదర్శి ఎస్‌కే ఖాసీంను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కోచింగ్ క్యాంప్‌లను నిర్వహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించేలా చిన్నారులను సిద్ధం చేయాలని సూచించారు. మోడల్ డెయిరీ డైరెక్టర్(ఫైనాన్స్) పి.ఐశ్వర్య మాట్లాడుతూ చదరంగంలో జాతీయస్థాయి క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. గ్లోబల్ చెస్ అకాడమి ప్రధాన కార్యదర్శి ఎస్‌కే ఖాసీం మాట్లాడుతూ 20ఏళ్లుగా చెస్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను నిర్వహిస్తూ ఎంతో మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రెండు నెలలపాటు నిర్వహించే ఈ క్యాంప్‌లో విద్యార్థులంతా క్రమశిక్షణతో చెస్ ఆటను నేర్చుకోవాలని సూచించారు.

26 నుంచి కేఎల్‌యూ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్


మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ పార్థసారథి వర్మ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సులలో ప్రవేశం కోసం ఈ నెల 26వ తేదీ నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పార్థసారథి వర్మ తెలిపారు. నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డేశ్వరంలోని యూనివర్సిటీ సి-బ్లాక్ లో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన విద్యార్థులతోపాటు ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులు కూడా కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని చెప్పారు. కేఎల్ ట్రిపుల్‌ఈ ఎంట్రన్స్ పరీక్షలో లక్షమంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఉపకార వేతనాలు పొందుకోవాలనుకునే విద్యార్థులు ఈనెల 26 నుంచి 30వతేదీ వరకు జరుగుతున్న కౌన్సెలింగ్‌కు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.యూనివర్సిటీ కౌన్సెలింగ్ కన్వీనర్ డాక్టర్ సుమన్ మాట్లాడుతూ కౌన్సెలింగ్ కు వచ్చే విద్యార్థులు సంబంధిత డాకుమెంట్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మావయ్యల కోసం అల్లుళ్ల ప్రచారం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు తరపున వారి అల్లుళ్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెలంపల్లి అల్లుడు మంచుకొండ చక్రవర్తి, కూతురు సాయిఅశ్వత, కేశినేని అల్లుడు కాజా రఘునాథంతోపాటు కుటుంబసభ్యులు బుధవారం నగరంలోని 26వ డివిజన్‌లోని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో రాందేవ్‌గుప్తా, వైఎస్సార్‌సీపీ 26వ డివిజన్ ఇన్‌చార్జి అంగిరేకుల గొల్లభామ, నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార పర్వం


ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల అల్లుళ్లు, కుటుంబసభ్యులు

విద్యుత్ వినియోగం ఆధారంగానే బిల్లింగ్

జిల్లా కోఆర్డినేటర్ భాస్కరరావు



మచిలీపట్నం టౌన్: జిల్లాలో ఏ విద్యుత్ వినియోగదారునికైనా వారి విద్యుత్ వినియోగం ఆధారంగానే బిల్లు వస్తోందని, ఐదేళ్లుగా విద్యుత్ చార్జీలు పెరగలేదని విద్యుత్‌శాఖ జిల్లా కోఆర్డినేటర్ మన్నెం భాస్కరరావు స్పష్టం చేశారు. స్థానిక పుట్లమ్మ చెరువుల వద్ద ఉన్న తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఓ పత్రికలో(సాక్షి కాదు) విద్యుత్ బిల్లులను పెంచారంటూ ప్రచురించిన కథనాలు పూర్తిగా అవాస్తవమన్నారు. ఏటా విద్యుత్ వినియోగదారుల సంఖ్య, విద్యుత్ వినియోగం పెరుగుతుండటం సహజమన్నారు. సంస్థాగత లోపాలను సరిచేసుకుని అత్యున్నత ప్రమాణాలతో విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. సంస్థ ఆదాయం పెరిగిందంటే వినియోగదారులపై భారాలు మోపినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ విషయాలపై అవగాహన లేకుండా విద్యుత్ బిల్లులు పెరిగాయంటూ కథనాలు రాయడం సబబుకాదన్నారు. ఆదాయం పెరుగుదలకు కారణాలు పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా అవగాహన లేమితో వార్తలు ప్రచురించమంటే ప్రజల్లో లేనిపోని అపోహలకు తావివ్వడమేనన్నారు. గృహ, వ్యాపార విద్యుత్ వినియోగానికి ఒకే బిల్లు ఇచ్చారంటూ అస్పష్టంగా ఉన్న బిల్లును అచ్చేసి అదే నిజమని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. ప్రతి విద్యుత్ బిల్లులో ఆనెలలో వినియోగించిన యూనిట్లు, సగటు యూనిట్ల వినియోగాన్ని కూడా స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు.వేసవిలో విద్యుత్ వినియోగం సాధారణంగానే పెరుగుతుందని, దీంతో విద్యుత్ బిల్లు సహజంగానే పెరుగుతుందన్నారు. కాని ఈ విషయాలన్నింటినీ వక్రీకరిస్తూ అవాస్తవ కథనాలు రాయడం తగదని ఆయన పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 25 కుటుంబాలు

గుడివాడరూరల్: టీడీపీకి చెందిన 25 కుటుంబాలు బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ చేరాయి. స్థానిక కార్మికనగర్‌కు చెందిన టీడీపీ నాయకులు 70మందికి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొడాలి చిన్ని మాట్లాడుతూ పేద వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందచేసి వారి అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. సంక్షేమ పాలనను గమనించే టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, గుడివాడలో ఎమ్మెల్యేగా కొడాలి నాని విజయం సాధించాలన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని చిన్ని భరోసా ఇచ్చారు. పార్టీ విజయానికి కృషిచేయాలని పార్టీలో చేరిన షేక్ గౌస్, షేక్ నాగూర్‌మీరావలి, మస్తాన్‌వలి, అజిత్, ఇమామ్ తదితర 70మందికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, కొల్లి విజయ్, కార్మికనగర్ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో కొడాలి చిన్ని

పెళ్లింట విషాదం

- రోడ్డు ప్రమాదంలో వధువు తల్లి మృతి
- తీవ్రంగా గాయపడిన వధువు


మృతిచెందిన చంద్రలీల

బంటుమిల్లి: మండల పరిధిలోని పెందుర్రు గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. నరసాపురం పట్టణానికి చెందిన కైకాల చంద్రలీల(61) తనకుమార్తె అనూష వివాహాన్ని నరసాపురంలో జరిపించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి తల్లీ కూతుళ్లు కారులో విజయవాడ నుంచి నరసాపురానికి బయల్దేరారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై పెందుర్రు వద్ద రోడ్డుపై మృతిచెంది ఉన్న గేదెను గమనించని కారుడ్రైవర్ వేగంగా వెళ్లి ఢీకొట్టారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో చంద్రలీల అక్కడికక్కడే మరణించగా తీవ్రంగా గాయపడిన అనూష, కారుడ్రైవర్ లోకేష్‌ను పోలీసుల సాయంతో 108 వాహనం ద్వారా మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఏఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండురోజుల్లో శుభకార్యం జరగాల్సి ఉండగా చంద్రలీల మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

శ్రీచైతన్యలో అర్ధరాత్రి అగ్నిప్రమాదం


శ్రీచైతన్య విద్యాసంస్థల భవనం నుంచి వెలువడుతున్న పొగ


భవనం నుంచి బయటికి వచ్చిన విద్యార్థులు

- స్టోర్‌రూమ్‌లో అలుముకున్న మంటలు
- ప్రాణభయంతో పరుగులు పెట్టిన విద్యార్థులు

కంకిపాడు: పునాదిపాడులోని శ్రీచైతన్య విద్యాసంస్థల భవన సముదాయంలో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. సేకరించిన వివరాల ప్రకారం..స్థానిక శ్రీచైతన్య విద్యాసంస్థల భవన సముదాయంలోని ఓ భవనంలో స్టోర్ రూమ్ నుంచి మంటలు వ్యాపించాయి. పొగ కమ్ముకోవడాన్ని గమనించిన కళాశాల సిబ్బంది, విద్యార్థులు హుటాహుటిన బయటకు పరుగులు తీశారు. కళాశాల సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ పొగదెబ్బకు సాధ్యంగాక వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. కళాశాల సిబ్బంది ఘటనపై ఎలాంటి ఫిర్యాదు ఇవ్వకపోవడంతో ఆస్తినష్టం ఏ మేరకు జరిగిందీ స్పష్టత లేదు. అగ్ని ప్రమాదం స్టోర్ రూమ్‌లో చోటుచేసుకోవడం, అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేయడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక నూజివీడు రోడ్డులోని రైల్వేఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతున్న యువకుడు బుధవారం మృతి చెందాడు. బాపులపాడు మండలం వేలేరుకు చెందిన పఠాన్ ఇలియాజ్ (24) హనుమాన్ జంక్షన్‌లోని ఓ చికెన్‌షాపులో పని చేస్తున్నాడు. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి బైక్‌పై హనుమాన్‌జంక్షన్ నుంచి నూజివీడు వైపునకు వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఇలియాజ్‌ను ఢీకొట్టింది. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, చికిత్సపొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అదుపుతప్పి కారు బోల్తా

నందిగామ: అదుపుతప్పి కారు పల్టీ కొట్టిన ఘటన బుధవారం నందిగామ మండలంలో చోటుచేసుకుంది.సేకరించిన సమాచారం ప్రకారం.. నందిగామ నుంచి అడవిరావులపాడు వైపు వెళ్తున్న కారు, ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కందకంలో పల్టీ కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ముగ్గురు యువకులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి గాయాలు కూడా కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


అదుపుతప్పి పల్టీ కొట్టిన కారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


బాలచంద్రరావు మృతదేహం

కోడూరు: ద్విచక్ర వాహనంపై శుభకార్యానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో లారీ కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన కోడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శిరీష తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ సమీపంలోని నున్న గ్రామానికి చెందిన లంకె బాలచంద్రరావు(55) ద్విచక్ర వాహనంపై కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి వచ్చాడు. తిరిగి రాత్రి 9.30 గంటల సమయంలో నున్న బయలుదేరాడు. ఈ తరుణంలో కోడూరు వైపు నుంచి అవనిగడ్డ వెళ్తున్న మినుముల లోడు లారీని వి.కొత్తపాలెం సమీపంలో బాలచంద్రరావు ఓవర్ టెక్ చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో బైక్ అదుపు తప్పి లారీ కిందకు దూసుకువెళ్లింది. ఇది గమనించని లారీ డ్రైవర్ ముందుకు నడపడంతో వాహనం బాలచంద్రరావు శరీరంతో పాటు తలపై నుంచి వెళ్లింది. బాలచంద్రరావు శరీరభాగాలు, తల నుంచి తీవ్రమైన రక్తస్రావం జరిగి, అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

కోడ్ ఉల్లంఘించిన టీడీపీ నేతలపై కేసుల నమోదు

గుడివాడరూరల్: గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము నామినేషన్ సందర్భంగా గుడివాడ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ గౌతమ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మంగళవారం జరిగిన ర్యాలీలో బారికేడ్లు తొలగించి అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన టీడీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తులసీ, మిక్కిలినేని రమేష్ సహా మరో 10 మందిపై సెక్షన్ 188 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పక పాటించి తమకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

HOME TUITIONS
■ Nava Bharath Maths Home Tuitions 1X, X, Inter,+1,+2, Eamcet, JEE, IIT, B.Tech, Summer Class, Supplimentry @ 63010 48806, 98668 14416

REAL ESTATE
LAND FOR SALE
■ నెల్లూరుజిల్లా, సైదాపురం(మం) అనంతమడుగు గ్రామం. మంచి రెవెన్యూ రికార్డ్, సారవంతమైన భూమి, మంచి నీటి వసతి కల్గిన 37 ఎకరముల పొలంఅమ్మబడును. 9948545299,9908361570

PLOT FOR SALE
■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ।।గ।। 1,900/- నుండి 18,500/- సంప్ర ✆ 63028 55524

TO-LET COMMERCIAL
■ విజయవాడ, అరండల్‌పేట, విజయ టాకీస్ దగ్గర 500 చదరపు అడుగుల కమర్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర: ✆ 93953 79396

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

SERVICES
BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 98105 15624, 88004 96710

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

PEST CONTROL
■ వానపాములు మరియు పాము ISI కెమికల్స్ 5 సం।। వ్యారంటీతో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్తాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర : Ph: 7981533849, 9490179238

WANTED
■ Wanted Teachers to Teach Mathematics and Hindi For ICSE Syllabus. Contact Seventh-Day School, Vijayawada. Principal ✆ 73967 51116
■ గురుకుల్ CA కాలేజీకు అనుభవం గల హాస్టల్ వార్డెన్స్ (F) (10th 35 సం।।లోపు, హాస్టల్ వసతి) కావలెను. VJA ✆ 99499 30394
■ VJA నక్కలరోడ్డులోని దంత వైద్యశాల నందు అసిస్టెంట్లుగా పనిచేయుటకు 10th పాస్ / ఫెయిల్ అయిన 30 సం।।లోపు స్త్రీ అభ్యర్థులు కావలెను సంప్ర ✆ 98496 79454
■ టీంలీడర్స్ కావలెను. Sal + Inc - 35K డోర్ టు డోర్ బిజినెస్ కార్డ్స్ పంచుటకు రోజుకి 700 & అనుభవమున్న టెలీకాలర్ ఇంటి నుండి చేయుటకు ✆ 99666 34511
■ విజయవాడలో ఇంటివద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం గల నర్సు(M) గాని, వార్డ్‌బాయ్ గాని కావలెను. వసతి + భోజనం + మంచి జీతం ✆ 98850 25559 / 98853 99999
■ డైరెక్ట్ జాయినింగ్: పాల డెయిరీ, ఫ్లాస్టిక్, స్టీల్, ఫార్మా, ట్రాన్స్‌పోర్ట్ కం.లలో సూపర్‌వైజర్స్, స్టోర్ ఇన్‌చార్జి, డ్రైవర్స్, ITI, Dip All, Ex-army కావలెను. PF, ESI. (రూం+భో) జీ: 18-36 వేలు ✆ 93811 38469
■ సెక్యూరిటీ గార్డ్స్, భవానీపురం, VJA సిటీ, కానూరులలో 8, 12 గం. డ్యూటీకి & హౌస్ కీపర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ అర్జంటుగా కావలెను. Q:10th P/F ✆ 94917 71179, 94903 80213
■ మెట్రో పాలిటన్ హోటల్ విజయవాడకు స్టాఫ్ కావలెను. * తందూరి ఛెఫ్ * నార్త్ ఇండియన్ ఛెఫ్ * చైనీస్ ఛెఫ్ * కిచెన్ హెల్పర్స్ * హౌస్ కీపింగ్ బాయ్. ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598
■ శ్రీరాంసిటీ, లైఫ్ ఇన్సూరెన్స్ నందు రికవరీ, మార్కెటింగ్, ఆఫీస్ ఇన్‌చార్జిగా అన్ని మండలాలలో పనిచేయుటకు యువకులు కావలెను. Q. డిగ్రీ/MBA Age 30లోపు ✆ 98668 92383, 63007 02488
■ రియల్ ఎస్టేట్ ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ సర్వెంట్ (ఆడవారు), టెలీ కాలర్స్, మార్కెటింగ్ లీడర్స్ (శాలరీ+కమీషన్) కావలెను. ✆ 98494 58515, 92905 79585
■ VJAలో పెద్దవారిని/బెడ్ పేషెంట్‌లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్ టేకర్స్ (M/F), ఆయాలు, నర్సులు కావలెను. వసతి+భోజనం+ మంచి జీతం ✆ 91608 35559, 98850 25559
■ గుడివాడలో 12 గంటలు డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ 45 సంవత్సరముల లోపు వారు కావలెను. సంప్ర।। ✆ 98667 93288
■ వర్క్‌ఫ్రమ్ హోమ్. 70 వేకెన్సీస్. PT/FT అవకాశం. 10K to 20K సంపాదించే అవకాశం. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు. ✆ Vineela : 95422 82963, Rani : 96525 62633
■ VJA 1 పరిసర ప్రాంతంలో లేడీస్ కాలేజీలో పని చేయుటకు Male / Female సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q: 10th పైన వ: 40 సం।। ✆ 9951387899
■ కృష్ణలంక కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 9014885406
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073
■ ప్రముఖ ఎయిర్‌పోర్టులో పనిచేయుటకు లోడింగ్ సూ।। వైజర్స్, హౌస్‌కీపింగ్ సూ।।వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 35000/-, రూమ్+భోజనం ఫ్రీ. ఫోన్ 9642261084
■ లేడి టెలికాలర్స్(అర్హత ఏదైన డిగ్రీ) మరియు చక్కని చేతి వ్రాత(తెలుగు,ఇంగ్లీషు) కలిగిన లేడీస్ (అర్హత ఏదైన డిగ్రీ) కావలెను. ఆసక్తి కలిగిన వారు సంప్ర।। 8883946666

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్
సాక్షి దినపత్రికలో ప్రకటనలపై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
మచిలీపట్నం, పెడన 9912220543
అవనిగడ్డ, చల్లపల్లి 9912220546 7995666983
గుడివాడ 7995092115
పామర్రు 9010577706
కైకలూరు 9951602985
నందిగామ 7995092114
జగ్గయ్యపేట 9912220547
మైలవరం, ఇబ్రహీంపట్నం 9010223734
తిరువూరు 9951020309
నూజివీడు 9912220544
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా
నాలుగు లైన్లు రూ.600/-
ప్రతి అదనపు లైను రూ.150/-
+ 5% GST